## క్లుప్తంగా

### ఆలయ నిర్మాణానికి విరాళం



**కొత్తకోట:** పట్టణ కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణం, 108 అడుగుల భారీ విగ్రహ ఏర్పాటుకు శుక్రవారం పెచ్చన్నగారి సంధ్య, భాస్కర్‌రెడ్డి దంపతులు రూ. 1,01,116 విరాళాన్ని అందించారు. ఈ సందర్భంగా అయ్యప్పస్వామి ఆలయ నిర్మాణానికి దాతలుగా ముందుకొచ్చి విరాళం ఇచ్చినందుకు అయ్యప్పస్వామి సేవా సమితి సభ్యులు గోపాలకృష్ణ, పెచ్చన్న గారి భాస్కర్‌రెడ్డి దంపతులకు ఘనంగా సన్మానించి ధన్యవాదములు తెలిపారు.

### ఎంపీపీకి పరామర్శ



**మదనాపురం:** ఎంపీపీ జన్ను పద్మావతి హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో మోకాలికి సంబంధించిన శస్త్రచికిత్స చేసుకుని చికిత్స పొందుతున్నారు. శుక్రవారం దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఆమె పరామర్శించి, ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఎంపీపీకి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శ్రావణ్‌కుమార్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

### చింతలయ్య ఆశయాలను కొనసాగిద్దాం



**అమరచింత:** బీడీ కార్మిక సంఘం నాయకుడిగా ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడిగా నిరంతరం కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాడిన చింతలయ్య ఆశయాలను కొనసాగిద్దామని ప్రజాపంథా జిల్లా కార్యదర్శి అరుణ్‌కుమార్ అన్నారు. చింతలయ్య నాలుగో వర్ధంతిని పురస్కరించుకొని అమరచింతలోని చింతలయ్య స్థూపం వద్ద శుక్రవారం నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ హన్మంతు, నాయకులు రాజు, రాజన్న, సామేలు, ప్రసాద్, జిలాని, కిరణ్, మాస్లామని, ప్రేమరత్నం తదితరులు పాల్గొన్నారు.

### రంజాన్ కానుకల పంపిణీ



**అమరచింత:** ఆత్మకూర్ పట్టణంలోని ఆరో వార్డు మాజీ వార్డు సభ్యులు గడ్డమీద గాయత్రి శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ పండుగ సందర్భంగా నిత్యావసర వస్తువుల కిట్లను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రి, వైస్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి చొరవతో ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. కార్యక్రమంలో ఆటో శ్రీనివాసులు, నరసింహ, గౌతమ్, కమల్, వాసు, హరీష్, క్రాంతి, సామిత్, చరణ్ పాల్గొన్నారు.

### వ్యాపారులను కాపాడాలి



**అమరచింత:** ఆత్మకూర్ పట్టణంలోని బస్టాండ్ సమీపంలోని సాయి కాంప్లెక్స్‌లో చిరువ్యాపారాలు చేసుకుంటున్నామని తమను ఇక్కడి నుంచి ఖాళీ చేసి వెళ్లండని ఆర్టీసీ అధికారులు చెప్పడం ఏమిటని చిరువ్యాపారులు కమిషనర్‌కు వినతిపత్రం అందించారు. ప్రస్తుతం సాయి కాంప్లెక్స్ నిర్మాణం అంతా మున్సిపల్ భూమిలోనే జరిగిందని బాధితులు వెల్లడించారు. దీంతో కమిషనర్ రమేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ చిరువ్యాపారులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, మంగలి రాజశేఖర్, జిందె శ్రీనివాస్, చెన్నయ్య, హోటల్ రఘు, కిశోర్, ఊశన్న, సైకిల్ బాబు పాల్గొన్నారు.

### రేపు మాదిగల ఆత్మీయ సమ్మేళనం

**అమరచింత:** జిల్లాకేంద్రంలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం మాదిగల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు గంధం గట్టయ్య తెలిపారు. పట్టణంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం ఆత్మీయ సమ్మేళనానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. మాదిగల భవిష్యత్ కోసం నిర్వహించే సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా డా. మంద జగన్నాథం హాజరవుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కొమ్ము వెంకటస్వామి, బోర్ల బాల్‌రాం, ఆర్.శ్రీనివాస్, రాచమోని శ్రీనివాస్, కౌన్సిలర్ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పంట రుణమాఫీ ఎప్పుడో?

- వాడీవేడిగా సింగిల్‌విండో సర్వసభ్య సమావేశం
- రూ.లక్షలోపు రుణాలు ఉన్నవారికి నోటీసులు పంపడంపై జెడ్పీటీసీ ఆగ్రహం
- భూస్వాములకే రుణాలు ఇస్తున్నారని మండిపాటు



మాట్లాడుతున్న సీఈఓ శివకుమార్

**పెబ్బేరు రూరల్:** శ్రీరంగాపురం మండల కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయంలో అధ్యక్షుడు జగన్నాథంనాయుడు అధ్యక్షతన శుక్రవారం వార్షిక బడ్జెట్‌పై నిర్వహించిన సర్వసభ్య సమావేశం వాడివేడిగా కొనసాగింది. సమావేశంలో సింగిల్ విండో సీఈఓ శివకుమార్ 2021–22, 22–23 సంవత్సర వార్షిక నివేదికను సభలో చదివి వినిపిస్తుంటే రైతులు అడ్డు తగిలారు. సింగిల్ విండో ద్వారా రుణాలు పొంది, బకాయిలు పడ్డవారి పేర్లను సభలో చదివాలని సీఈఓను రైతులు కోరగా.. ఆయన వారి పేర్లను సభకు వినిపించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రుణమాఫీ అయిందని లెక్కల్లో చూపిస్తున్నారు.. కానీ ఇప్పటికీ రైతులకు నోటీసులు ఎందుకు పంపిస్తున్నారని ప్రశ్నించారు. కొంత మందికి రుణమాఫీ ఎందుకు కాలేదో అధికారులు సభకు సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో చేసుకున్న మినిట్స్ ప్రకారం రుణాలు ఇస్తున్నారా.. వాటి లబ్ధిదారుల వివరాలను సభకు వివరించాలన్నారు. ఎజెండాలో చూపిస్తున్న లెక్కలు ఒక దానికి ఒకటి పొంతన లేకుండా పోయాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**రుణ పరిమితి పెంచాలి**

సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రైతుల రుణపరిమితిని పెంచాలని సభ దృష్టికి తెచ్చారు. సింగిల్ విండో ద్వారా గతంలో కొందరు రుణాలు పొంది సకాలంలో చెల్లించకపోయినా, అధికారులు మాత్రం కనీసం వారికి నోటీసులు ఎందుకు ఇవ్వలేదో సభ ద్వారా వివరణ ఇవ్వాలని రైతులు అధికారులను నిలదీశారు. రుణాలు పొందిన చిన్న రైతులకు మాత్రం నొటీసులు ఇచ్చి ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. క్రాప్‌లోను పరిమితి పెంచాలని అడిగినా పెంచిన పాపాన పోలేదని అసహనం వ్యక్తం చేశారు. కానీ పెట్టి రుణాలు మాత్రం వారు ఇష్టం వచ్చినట్లు పెంచుతూ ఇస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

## ఏజెన్సీ అక్రమాలపై విచారణ జరిపించాలి



మాట్లాడుతున్న సురేష్

**వనపర్తి:** ప్రభుత్వ వైద్య కాలేజీ, ఆస్పత్రుల్లో పని చేస్తున్న పారిశుద్ధ్య, సెక్యూరిటీ తదితర కార్మికుల విషయంపై ఏజెన్సీ నిర్వాహకులు చేస్తున్న అక్రమాలపై కలెక్టర్ విచారణ చేయాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సురేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ మెడికల్ కాలేజీలో కార్మికులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జీఓ నెంబర్ 21ని వెంటనే అమలు చేసి వేతనాలు పెంచాలన్నారు. ప్రభుత్వ వైద్య రంగంలో పనిచేస్తున్న కార్మికులు అనేక పోరాటాల ఫలితంగా సాధించుకున్న జీఓను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకపోవటం శోచనీయమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒకే వేతనం అందిస్తామన్న ప్రభుత్వం ఏజెన్సీలతో కుమ్మక్కై కార్మికుల పొట్టకొడుతోందని విమర్శించారు. కార్మికుల వేతనాల్లో భారీ కోతలు విధిస్తూ శ్రమ దోపిడికి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై పలుమార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినా.. పట్టించుకోలేదని ఆరోపించారు. కార్యక్రమంలో మెడికల్ కాలేజీ కార్మికులు ఎండీ షకీల్, రాజశేఖర్, సైదా బేగం, బొజ్జమ్మ, అంజన్నమ్మ, లక్ష్మి, శివలీల, రమ్య, భారతి తదితరులు పాల్గొన్నారు.

## నిందితుల రిమాండ్

**అమరచింత:** మండలంలోని మస్తీపురంలో గత నెలలో జరిగిన దొంగతనం కేసులో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు సీఐ రత్నం తెలిపారు. మస్తీపురంలో కవితారెడ్డి ఇంట్లో జరిగిన చోరి వ్యవహారంలో బాబునాయక్, కొత్తపల్లి అన్వేష్‌ను అదుపులోకి తీసుకొని విచారించామన్నారు. వీరి నుంచి చోరి కోసం ఉపయోగించిన కారు, రెండు మొబైల్ ఫోన్లు, రూ.44,500 నగదును రికవరీ చేసినట్లు సీఐ తెలిపారు. నిందితులను రిమాండ్‌కు తరలించామన్నారు. కార్యక్రమంలో సీసీఎస్ వనపర్తి ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసచారి, ఎస్ఐ అంజాద్, అమరచింత ఎస్ఐ శివనాగేశ్వరనాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎర్రగట్టు మైసమ్మ ఆలయ కమిటీ ఎన్నిక



కమిటీ సభ్యులను సన్మానిస్తున్న నాయకులు

**మదనాపురం:** కొత్తకోట, మదనాపురం మండలాల ప్రజలు తమ ఇంటి ఇలవేల్పుగా కొలిచే ఎర్రగట్టు మైశమ్మ ఆలయ నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయ శాశ్వత చైర్మన్ నాగన్న (తిర్మలాయపల్లి), ఆలయ అధ్యక్షుడు రామన్‌గౌడ్ (అజ్జకొల్లు) ఉపాధ్యక్షులు మోహన్‌రెడ్డి (వడ్డెవాట), పాషా (రామన్‌పాడు), కొత్తపల్లి గట్టన్న (రామన్‌పాడు), ప్రధాన కార్యదర్శి నాయిని రాఘవులు (తిర్మాలయపల్లి), సంయుక్త కార్యదర్శులు శ్రీనివాస్‌నాయక్ (వడ్డెవాటతండా), శ్రీనివాసులు (అజ్జకొల్లు), కోశాధికారి మిద్దె కృష్ణయ్య (రామన్‌పాడు), సలహాదారులు వేణుగోపాలచారి (అజ్జకొల్లు), కొండారెడ్డి (మదనాపురం), మండ్ల రాములు (వడ్డెవాట), సంద రాములు (రామన్‌పాడు), కమిటీ నిర్వాహక సభ్యులు గుగ్గిళ్ల రాములు (దంతనూర్), జిల్లెల నర్సింహారెడ్డి (వడ్డెవాట), కోట్ల రాంరెడ్డి (అజ్జకొల్లు)ను ఎన్నుకున్నారు. మదనాపురం మండల కేంద్రంలో నాయకులు నూతన కమిటీ సభ్యులను సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీల సంఘం మండల అధ్యక్షుడు కురుమయ్య, నాయకులు రవీందర్‌రెడ్డి, హనుమాన్‌రావు, టీసీ నాగన్నయాదవ్, అక్కల మహదేవన్‌గౌడ్, వెంకటేశ్ యాదవ్, నాగశేషయ్య, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయం చేయాలని నిరసన



రాజీవ్‌చౌక్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న పర్వతాలు, కుటుంబ సభ్యులు

**వనపర్తి:** తనకు సబ్ కాంట్రాక్టు ఇచ్చి పనులు చేయించుకుని రూ. 3.55 కోట్ల బిల్లులు ఇవ్వకుండా వేధిస్తున్న కాంట్రాక్టర్, పెద్దమందడి ఎంపీపీ మెఘారెడ్డిపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా కోడేరు మండల కేంద్రానికి చెందిన పర్వతాలు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక రాజీవ్‌చౌక్‌లో ఆయన తన కుటుంబ సభ్యులతో పాటు మరికొందరితో కలిసి ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. కొన్నేళ్లుగా.. డబ్బుల కోసం ఆయన్ను పదే పదే అడుగుతున్నా దాటవేస్తున్నాడని, ఇటీవల నిలదీస్తే.. బెదిరింపులకు పాల్పడ్డారని పర్వతాలు ఆరోపించారు. తనలా మోసపోయిన వారు ఇంకా చాలా మంది ఉన్నారని తెలిపారు. సుమారు అరగంటపాటు చౌరస్తాలో నిరసన వ్యక్తం చేయటంతో పోలీసులు అక్కడికి చేరుకుని ట్రాఫిక్‌ను క్లియర్ చేయడంతో పాటు బాధితులతో మాట్లాడి శాంతింపజేశారు.

## విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం ముఖ్యం



విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న జెడ్పీటీసీ వెంకటరమణమ్మ

**చిన్నంబావి:** విద్యార్థులకు చదువుతో పాటు కంప్యూటర్ పరిజ్ఞానం చాలా అవసరం అని జెడ్పీటీసీ వెంకటరమణమ్మ అన్నారు. మండలంలోని దగడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామిక వికాస కేంద్రం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు 45 రోజులు నిర్వహించిన ఉచిత కంప్యూటర్ శిక్షణ ముగింపు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆమె ముఖ్య అతిథిగా హాజరై ఎస్వీకే ప్రాజెక్ట్ డైరెక్టర్, నాగర్‌కర్నూల్ జిల్లా సీడబ్ల్యూసీ చైర్మన్ లక్ష్మణరావు చేతుల మీదుగా 80 విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో ఎస్వీకే మండల కోఆర్డినేటర్ మీసాల మహేష్, చిన్నారెడ్డి, ఉప సర్పంచ్ గంగాధర్, ఎంపీటీసీ మౌలాలీ, ఎస్ఎంసీ చైర్మన్ రామస్వామి, కుర్మయ్య, ప్రధానోపాధ్యాయుడు బెక్కం గోవింద్, ఉపాధ్యాయులు రవి, సర్దార్, రమేష్, వెంకటస్వామి, భాస్కర్, సుమతి, మహేశ్వరి, సాయిగీత, ఎస్వీకే సిబ్బంది హైమావతి తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీ నిర్వహణపై దృష్టి



కార్మికులకు సూచనలు ఇస్తున్న కమిషనర్ మహ్మద్ ఖాజా

**అమరచింత:** మున్సిపాలిటీ ఆవరణలో ఏర్పాటు చేసిన నర్సరీ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి మొక్కల ఎదుగుదల కోసం నిరంతరం పర్యవేక్షిస్తున్నామని కమిషనర్ మహమ్మద్‌ఖాజా అన్నారు. ప్రస్తుతం మొక్కలు చిన్న కవర్లలో ఉండటం ద్వారా అవి ఎదగలేక పోతున్నాయని, వీటికోసం పెద్ద కవర్లను తెప్పించి మొక్కలను వాటిలోకి పెట్టిస్తూ రక్షణ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. శుక్రవారం వనపర్తి మున్సిపాలిటీ చైర్మన్ గట్టుయాదవ్, వైస్‌చైర్మన్ వాకిటి శ్రీధర్ స్థానిక నర్సరీ సందర్శించి మొక్కల ఎదుగుదలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ ద్వారా నర్సరీలో రెండు లక్షల మొక్కలను పెంచడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. అన్ని రకాల పూల మొక్కలతో పాటు పండ్ల మొక్కలను పెంచుతున్నామని వెల్లడించారు.

# ప్రభుత్వ భూములు కాజేస్తున్నా పట్టించుకోరా..

- కౌన్సిలర్ల ప్రోద్బలంతోనే భూదందాలు
- మున్సిపల్ కమిషనర్‌తో కాంగ్రెస్ నాయకుల వాగ్వాదం



కమిషనర్‌ను నిలదీస్తున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ప్రశాంత్‌కుమార్‌రెడ్డి

**అమరచింత:** ఆత్మకూర్ పట్టణంలో ప్రభుత్వ భూములతో పాటు ఆలయ భూములు సైతం అన్యాక్రాంతమవుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని, ప్రజా ఆస్తులను కాపాడాల్సిన ప్రజాప్రతినిధులే కబ్జాలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కె.ప్రశాంత్‌కుమార్‌రెడ్డి ధ్వజమెత్తారు. మున్సిపల్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి పట్టణంలో జరుగుతున్న భూ అక్రమాల గురించి కమిషనర్‌తో వాగ్వివాదానికి దిగారు. పరమేశ్వరస్వామి చెరువు అలుగు నుంచి రహదారి నిర్మాణానికి ఆర్అండ్‌బీ అధికారులు రూ.2.5 కోట్లు మంజూరు చేస్తే మున్సిపాలిటీ పాలక వర్గం అత్యుత్సాహంతో రూ.50 లక్షలతో రహదారి పనులు నిర్మించడానికి శ్రీకారంచుట్టి అర్ధాంతరంగా వదిలేశారని మండిపడ్డారు.

**ప్రభుత్వ స్థలంలోనే షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం**

మూలమళ్ల క్రాస్ రోడ్‌లో, రిజిస్ట్రేషన్ కార్యాలయం ఎదుట షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాలు ప్రభుత్వ స్థలాల్లో జరుగుతున్నా అడ్డుకోలేక పోతున్నారని అసహనం వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని లేఅవుట్లలో పదిశాతం భూముల్లో ఇళ్ల పట్టాలను బినామీ వ్యక్తుల పేరిట మార్చుకొని కొంత మంది అధికార, ప్రతిపక్ష కౌన్సిలర్లు అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. పట్టణంలో రోడ్డువిస్తరణ పనుల్లో సైతం సవతి ప్రేమ కనపర్చారన్నారు. 33 ఫీట్ల రోడ్డును రహదారికి అటు, ఇటు అంటూ అన్ని చోట్ల అదే స్థాయిలో రోడ్డు వైడింగ్ చేయలేక పోవడానికి కారణాలు చెప్పాలని పట్టుబట్టారు. అధికార పార్టీకి చెందిన నాయకుల షాపింగ్ కాంప్లెక్స్‌లు, ఇళ్లను వదిలి అభాగ్యుల ఇళ్లను కూలగొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు.

**మున్సిపాలిటీ లేఅవుట్లలో ప్లాట్ల అమ్మకాలు**

మున్సిపాలిటీలో లేఅవుట్లలో దాదాపు 200 నుంచి 300 వరకు ప్లాట్ల రూపంలో అమ్మారని ఆరోపించారు. లేఅవుట్లలో మున్సిపాలిటీకి వస్తున్న పది శాతం వాటా భూమిని అమ్ముకుంటున్నారని కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోవట్లేదన్నారు. రోడ్డు డివైడర్లకు సీసీ రోడ్డుకు సంబంధించిన బడ్జెట్ ఆర్అండ్‌బీ నిధుల ద్వారా చేస్తున్నారా లేక మున్సిపల్ ద్వారా నిధులు వెచ్చిస్తున్నారా అన్న విషయాలను ప్రజలకు వివరించాలని కోరారు. పట్టణంలో అడుగడుగున అవినీతి, భూఅక్రమణాలు జరుగుతున్నాయని వీటిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని కమిషనర్ రమేష్‌తో వాగ్వాదానికి దిగారు. దీనిపై మున్సిపల్ కమిషనర్ స్పందిస్తూ మీరిచ్చే వినతి పత్రాన్ని పరిగణలోకి తీసుకొని కలెక్టర్‌కు నివేదిస్తామని వేంకటేశ్వరస్వామి ఆలయానికి చెందిన భూమి చుట్టు ప్రహరీని మున్సిపల్ నిధులతో నిర్మించి వాటి పరిక్షణ కోసం చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మొగిలి గంగాధర్‌గౌడ్, పట్టణ అధ్యక్షుడు నల్గొండ శ్రీనివాసులు, ఈర్లదిన్నె శ్రీను, గాండ్ల రఘు, బుచ్చన్న, పుల్లరి గణేష్, గాజుల జబ్బార్, జూరాల మధు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో సృజనాత్మకత పెరగాలి



**కొత్తకోట రూరల్:** విద్యార్థులు చదువుతో పాటు సృజనాత్మకంగా ఆలోచించి కొత్త ఆవిష్కరణలు చేయాలని సర్పంచ్ సిద్ధయ్య, ఉప సర్పంచ్ గోవర్ధన్‌రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ జయమ్మ అన్నారు. టీ ఇన్నోవేషన్ మహోత్సవంలో భాగంగా తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్ ఆధ్వర్యంలో పెద్దమందడి మండలంలోని పామిరెడ్డిపల్లిలో 'హార్ ఫర్ ఇన్నోవేషన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. సంస్థ సభ్యులు మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో ప్రజల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసి, వారికి కావాల్సిన సహాయం అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన సాయికుమార్ ఆవిష్కరించిన ఫ్రెండ్లీ టాయిలెట్‌ను ప్రదర్శించారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు ఆదర్శ్‌నాయక్, పవన్, రవికిషోర్, గ్రామస్తులు లక్ష్మణ్‌గౌడ్, బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థికసాయం అందజేత

**పాన్‌గల్:** గోప్లాపూర్‌లో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన రత్నయ్య, గంధం నాగరాజు ల కుటుంబాలకు జూపల్లి వర్గీయులు పుల్లారావు ఒక్కొక్కరికి రూ. 5వేలు చొప్పున శుక్రవారం ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రాణి, దశరథం, డోకారావు, బాల్‌రాం, లక్ష్మీనారాయణ, మన్యం, బాలస్వామి పాల్గొన్నారు.

## ఇఫ్తార్ ఏర్పాటు



పెబ్బేరు ఇఫ్తార్‌లో పాల్గొన్న రావుల చంద్రశేఖర్‌రెడ్డి

**కొత్తకోట రూరల్:** పెద్దమందడి మండల కేంద్రంలో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రఘుపతిరెడ్డి, వైఎస్ ఎంపీపీ రఘుప్రసాద్, సింగిల్‌విండో అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, మండల రైతు సమితి అధ్యక్షుడు రాజప్రకాశ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మన్నెపురెడ్డి పాల్గొన్నారు.

**అమరచింత:** పట్టణంలోని జామీయా మసీదులో శుక్రవారం ఉపవాస దీక్షాపరులకు దేశాయి ప్రకాష్‌రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, కలాంపాషా, శ్యాం, అయూబ్ ఖాన్, అన్సారీ, ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

**టీడీపీ ఆధ్వర్యంలో..**

**పెబ్బేరు:** పట్టణ కేంద్రంలో టీడీపీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్‌రెడ్డి ముస్లింలకు శుక్రవారం ఇఫ్తార్ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ వెంకటయ్య యాదవ్, రాజశేఖర్, గోల్డ్ బాలస్వామి, సితార వెంకటేశ్వర్లు, మాధవరెడ్డి, నాతమయ్య, అఖిల్‌కుమార్, ఎండీ మజీద్, అల్లిపీరు తదితరులు పాల్గొన్నారు.

## స్వశక్తీ కరణ్ అభియాన్ కమిటీలతో బీజేపీ బలోపేతం



కమిటీల ఎంపికను నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

**ఖిల్లాఘనపురం:** జిల్లాలోని ప్రతి బూత్‌లో 31 మందితో స్వశక్తి కరణ్ అభియాన్ బూత్‌లు ఏర్పాటు చేయడం వలన గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతం అవుతుందని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు అనుజ్ఞారెడ్డి, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి బుచ్చి బాబుగౌడ్, మండల ఇన్‌చార్జ్ శ్రీశైలం అన్నారు. శుక్రవారం మండలంలోని మానాజీపేటలో 36, 37, 38వ బూత్‌లలో స్వశక్తి కరణ్ అభియాన్ కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి ఇంటికి చేరవేయడం ఈ కమిటీల ప్రధాన లక్ష్యమన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నవీన్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి అంజనేయులు ముదిరాజ్, యువమోర్చా రమేష్, దశరథ్, చిన్నయ్య, శాంతా తదితరులు పాల్గొన్నారు.

## 'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి



జమ్మాపూర్‌లో కంటి పరీక్షలు చేస్తున్న సిబ్బంది

**పాన్‌గల్:** అంధత్వ నివారణ కోసం గ్రామాల్లో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని కంటి పరీక్షలు చేయించుకోవాలని ఎంపీపీ మామిళ్లపల్లి శ్రీధర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని జమ్మాపూర్‌లో కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో జమ్మాపూర్ సర్పంచ్ చెన్నమ్మ, ఎంపీడీఓ నాగేశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్‌నాయక్, నాగరాజు, నిరంజన్‌రెడ్డి, శంకర్‌నాయక్ ఉన్నారు.

**చిన్నంబావి:** మండలంలోని చిన్నమారులో కంటి వెలుగు శిబిరాన్ని జెడ్పీటీసీ వెంకటరమణమ్మ చిన్నారెడ్డి, సర్పంచ్ జ్యోతి తిరుమల్‌రెడ్డి ప్రారంభించారు. ఎంపీడీఓ రవినారాయణ క్యాంపు పరిసరాలను పర్యవేక్షించారు. కార్యక్రమంలో డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ హేమవర్ధన్, డీఈఓ చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి వెంకటస్వామి ఉన్నారు.

**పెబ్బేరు:** మండలంలోని కొత్త సూగూర్‌లో కంటివెలుగు శిబిరాన్ని శుక్రవారం ఎంపీపీ ఆవుల శైలజ, జెడ్పీటీసీ పద్మ, సర్పంచ్‌లు జూదం వెంకటేష్ ప్రారంభించారు.

# రైతులు దళారులను ఆశ్రయించొద్దు



రంగాపూర్‌లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

**వీపనగండ్ల:** మండల కేంద్రంతో పాటు సంగినేనిపల్లి, కల్వరాల, పుల్గర్‌చర్ల, రంగవరం గ్రామాల్లో శుక్రవారం ఐకేపీ ద్వారా నిర్వహించనున్న వరి కొనుగోలు కేంద్రాలను ప్రజాప్రతినిధులు, అధికారులు శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీడీఓ కతలప్ప మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించి నష్టపోవద్దన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి, సర్పంచ్ నర్సింహారెడ్డి, వేముల సుజాత, రఘునాథ్‌రెడ్డి, మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు ఎత్తం కృష్ణయ్య, ఏపీఎం రాజశేఖర్‌రెడ్డి, వెలుగు సీసీ వీరయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాయిబాబ, ఎద్దుల సురేందర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

**గోపాల్‌పేట:** మండలంలోని బుద్దారం, గోపాల్‌పేట, ఏదుల గ్రామాల్లో వరికొనుగోలు కేంద్రాలను ఎంపీపీ సంధ్య, జెడ్పీటీసీ భార్గవి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ సంధ్య మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అన్నదాతకు వెన్నుదన్నుగా నిలబడుతోందని చెప్పారు.

**చిన్నంబావి:** ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని ఎంపీపీ సోమేశ్వరమ్మ, జెడ్పీటీసీ వెంకటరమణమ్మ, మహిళా సంఘం అధ్యక్షురాలు ఇందిరారెడ్డి అన్నారు. మండలంలోని వెలగొండలో శుక్రవారం మహిళా సంఘం ఐకేపీ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ శివమ్మ, ఎంపీటీసీ మహదేవ్‌గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదన్నయాదవ్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు మద్దిలేటి, చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**పెబ్బేరు:** రంగాపూర్‌లో సింగిల్‌విండో ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం చైర్మన్ కోదండరామిరెడ్డి, ఎంపీపీ ఆవుల శైలజ, జెడ్పీటీసీ పద్మ ప్రారంభించారు. కార్యక్రమంలో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య, కురుమూర్తి, వేణుగోపాల్‌రెడ్డి, ఎల్లస్వామి, గోవిందు, మన్నెం, నాగేంద్రం ఉన్నారు.



వీపనగండ్లలో..



బుద్దారంలో..



వెలగొండలో..